

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 210 గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05

## 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు



- టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం: అమిత్ షా
- బంగాల్‌లో ఎన్నికల ర్యాలీలో అమిత్ షా
- టీఎంసీ సర్కార్‌పై విమర్శలు
- అధికారంలోకి వచ్చాక గూర్ఖా నేతలపై కేసుల ఉపసంహరించుకోవాలని హామీ

## మాతృమూర్తి పేరిట మొక్క నాటాలి



- ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలి'
- ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపు



## డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

- లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి
- అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం: నిర్మలా సీతారామన్



## తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

# నారా లోకేశ్


- 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు
- జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10
- తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు

**అమరావతి**

తెదేపా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమిం చింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. - మిగతా3లో

# మారనున్న ముఖచిత్రం

- కొత్తగా 13 లోక్‌సభ నియోజకవర్గాలు
- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం
- పునర్విభజనతో ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి, గుంటూరు తదితర చోట్ల పెరిగే అవకాశం
- ప్రస్తుతం ముగ్గురే మహిళా ఎంపీలు
- 33% రిజర్వేషన్‌తో భవిష్యత్తులో 12-13 మందికి అవకాశం



**అమరావతి**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్ఠంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించను న్నారు. రాష్ట్రంలోనూ లోక్‌సభ నియోజక వర్గాల ముఖచిత్రం మారనుంది. పునర్విభజన బిల్లు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలు ఉండగా మరో 13 వరకు పెరిగే అవకాశం ఉంది. మహిళలకు 33% రిజర్వేషన్ల నేపథ్యంలో చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కూడా - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

- అమర్‌నాథ్ యాత్రకు ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా లక్షలాది భక్తులు
- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్న అధికారులు



## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం
- బిల్లు ప్రవేశపెడుతున్న విధానంపైనే మాకు అభ్యంతరం
- రాజకీయ దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నారు
- బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ పోరాడుతాయి: ఖర్గే

# బాలికలదే పైచేయి

- ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్
- ప్రథమ సంవత్సరం 77 శాతం మంది, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత
- విజయం సాధించలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడవద్దని మంత్రి లోకేశ్ సూచన
- రెండో సంవత్సరం బాలురు 76 శాతం, బాలికలు 85 శాతం
- మొదటి ఏడాది 4,71,864 మంది పరీక్షలకు హాజరుకాగా 3,61,526 మంది ఉత్తీర్ణత




**అమరావతి**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ప్రథమ సంవత్సరం 77 శాతం మంది, ద్వితీయ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండింటిలోనూ బాలికలే పై చేయి సాధించారు. మొదటి సంవత్సరానికి సంబంధించి గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం కావటం విశేషం. ఈ సారి విజయం సాధించలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా ఒక పాఠంగా తీసుకుని మరింత కృషి చేసి తిరిగి విజయాన్ని సాధించాలని మంత్రి లోకేశ్ సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సమాజం విద్యార్థులకు మానసికంగా తోడ్పాటునందించాలని - మిగతా3లో

## ఏపీలో నేటి నుంచే

# జనగణన

- తొలుత హౌస్ లిస్టింగ్
- సెన్సస్ అధికారి జె.నివాస్
- రాష్ట్రంలో నేటి నుంచి సెన్సస్ ప్రక్రియ ప్రారంభం
- కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికమని తెలిపిన సెన్సస్ అధికారి జె.నివాస్
- దీనికి ప్రజలు పూర్తిగా సహకరించాలని పిలుపు



**అమరావతి**

నేటి నుంచి ఏపీలో సెన్సస్ 2027 ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఏపీ జనగణన అధికారి జె. నివాస్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికమని తెలిపారు. ప్రస్తుతం జరిగేది 16వ సెన్సస్ అని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 8వ సెన్సస్ అని నివాస్ వివరించారు. జనాభా గణన ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని, ఈ లోపు హౌస్ లిస్టింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. సెన్సస్ ప్రక్రియకు ప్రజలు పూర్తి సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన వివరాలు తప్పకుండా అందించాలని, ఇంటి నంబర్ల నమోదు చేసే ప్రక్రియకు ఎటువం టి అడ్డంకులు పెట్టొద్దని తేల్చిచెప్పారు. సెన్సస్ సమాచారం ప్రభుత్వ పథకాలకి కీలక ఆధారమని నివాస్ చెప్పారు. సెన్సస్‌కు అడ్డంకులు కల్పిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రణాళికలకు సెన్సస్ ప్రామాణికం. - మిగతా3లో



## మన తలలపై వేలాడుతున్న కత్తి మనపైనే పడింది

- డీలిమిటేషన్‌పై భగ్గుమన్న తమిళనాడు సీఎం
- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక అన్యాయం వెల్లడి
- బీజేపీ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్య
- ఏప్రిల్ 16న నల్లజెండాలతో నిరసనకు పిలుపు

# బాలికలదే పైచేయి

-మొదటిపేజీ తరువాయి

కోరారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం బాలుర 72 శాతం, బాలికలు 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం బాలురు 76 శాతం, బాలికలు 85 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొదటి ఏడాది 4,71,864 మంది పరీక్షలకు హాజరుకాగా 3,61,526 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో ఏడాది 4,46,537 మంది పరీక్షలు రాయగా 3,59,816 మంది ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి ఏడాది 38,443 మంది పరీక్ష రాయగా 23,569 మంది పాస్ అయి 61 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో ఏడాది ఒకేషనల్ కోర్సుల్లో 33,852 మంది పరీక్ష రాస్తే 25,151 మంది పాసై 74 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

**మే 21 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 92 శాతంతో కృష్ణా, గుంటూరు 88 శాతం, ఎన్టీఆర్ జిల్లాలు 87 శాతంతో అగ్రస్థానంలో నిలిచాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో చివరి స్థానంలో చిత్తూరు 71శాతం, వైఎస్సార్ 71 శాతం, అన్నమయ్య జిల్లాలు 67 శాతంతో నిలిచాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కృష్ణా 90 శాతం, గుంటూరు 88 శాతం, విశాఖ జిల్లాలు 85 శాతంతో అగ్రస్థానంలో నిలిచాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో చివరి స్థానంలో వైఎస్సార్ 66 శాతం, నంద్యాల 66 శాతం, అన్నమయ్య జిల్లాలు 62 శాతంతో ఉన్నాయి.

రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 20 నుంచి 27వ తేదీ వరకూ అవకాశం ఉంది. మే 21 నుంచి జూన్ 4 వరకూ థియరీ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. జూన్ 7 నుంచి 11 వరకూ ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయి. జూన్ 5న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూ, జూన్ 6న పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలు https://results-bie.ap.gov.in ద్వారా పొందే అవకాశం ఉంది. మన మిత్ర వాట్సప్ నంబరు 9552300009 ద్వారాను ఫలితాలు చూసుకునే వెసులుబాటు కల్పించారు. ఫోన్ నంబరుకు హాయ్ అని సంక్షిప్త సందేశం పంపించి, ఫలితాలు పొందే సదుపాయం కల్పించారు.



అన్ని వర్గాల సమిష్టి కృషే కారణం: గత 12 ఏళ్లలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది ఫలితాల్లో నమోదైందని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ జూనియర్ కళాశాలల్లో గణనీయమైన పురోగతి కనిపించిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 54 శాతంగా నమోదై గత 12 ఏళ్లలో అత్యధికంగా నిలిచిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు కావడం కూడా గత 12 ఏళ్లలో రెండో అత్యుత్తమ ఫలితంగా నిలిచిందని తెలిపారు. ఈ విజయానికి విద్యార్థుల కృషి, ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్ల శ్రమతో పాటు అన్ని వర్గాల సమిష్టి కృషి కారణమైందని అభినందించారు. ఫలితాల వివరాలను ఇంటర్ బోర్డు డైరెక్టర్ రంజిత్ భాష వివరించారు.

# రాజ్యసభకు ఊహించని పేర్లు

**విజయవాడ :** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయను న్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు.ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్ కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్ అధిపతి ఎల్లా కృష్ణా పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళ నాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపి స్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నా మలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుం టారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.



# సింహాచలం భక్తుల భద్రత కోసం ఏఐ

**విశాఖపట్టణం :** సింహాచలం అప్పన్న ఆలయంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల భద్రత కోసం తొలిసారిగా ఏఐ వినియోగించనున్నట్లు అనిత తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సింహాచలం చందనోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతు న్నాయి. సింహాచలం అప్పన్న ఆలయంలో ఏప్రిల్ 20వ తేదీన చందనోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారు లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అప్పన్న నిజరూప దర్శనం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో భక్తులకు నిజరూప దర్శనం టికెట్లు జారీ చేస్తున్నారు. చందనోత్సవానికి ఈ ఏడాది సుమారుగా రెండు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భక్తుల భద్రత కోసం సింహాచలం ఆలయంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట వేయనున్నట్లు అనిత తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సింహాచలం ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వంగలపూడి అనిత వెల్లడించారు.అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సింహాచలం కొండపై పది చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని.. నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి అనిత తెలిపారు.రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆలయం వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, స్వామివారి నిజరూప దర్శనం , ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్? హోం మంత్రి వివరించారు. సింహాచలం చందనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మరోవైపు చందనోత్సవం సందర్భంగా సింహాచలం లో గంధం అరగతీత కార్యక్రమానికి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆలయ ఆచారం ప్రకారం గంధం అరగతీత కార్యక్రమం మూడు రోజులు కొనసాగుతుంది. గంధం అరగతీత కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.



## తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు.

29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు

జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10

రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77.

ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్.

రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం.

జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు

185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించిన తెదేపా

బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు

2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు చేపట్టిన చంద్రబాబు

## మారనున్న ముఖచిత్రం

-మొదటిపేజీ తరువాయి

ఇదే స్థాయిలో పెరగనుంది. కేంద్రం 2011 జనాభా లెక్కల ప్రాతిపదికగా లోక్‌సభ నియోజకవర్గాల పెంపును ప్రతిపాదిస్తోంది. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పరిశీలిస్తే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా, చిత్తూరు, అనంతపురం, తదితర జిల్లాల్లో లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. తెనాలి లాంటి రద్దయిన లోక్‌సభ స్థానాలు కూడా మళ్లీ ఏర్పాటవుతాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం అవకాశాలు ఇలా: 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.95 కోట్లు ఉండగా, ఇందులో మహిళల సంఖ్య 2.47 కోట్లు. అయితే ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రస్తుతం ముగ్గురు మహిళలు దగ్గుబాటి పురందేశ్వరి, బైరెడ్డి శబరి, గుమ్మళ్ల తనూజ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 33% రిజర్వేషన్ల అమలు ద్వారా 12 నుంచి 13 మంది మహిళలకు లోక్‌సభలో అడుగుపెట్టే అవకాశం దక్కనుంది.

**ఎస్సీ లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం**

రాష్ట్రంలో ఎస్సీ జనాభా 84.69 లక్షలు. ప్రస్తుతం 4 లోక్‌సభ నియోజకవర్గాల్ని వీరికి కేటాయించారు. ఉమ్మడి జిల్లాల లెక్కన చూస్తే గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో 9.57 లక్షల మంది చొప్పున ఎస్సీలు ఉన్నారు. తర్వాత స్థానంలో కృష్ణా జిల్లాలో 8.71 లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 8.23 లక్షల మంది ఉన్నారు. ఈ జిల్లాల పరిధిలో ఎస్సీ లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశాలున్నాయి.

**మహిళలకు ప్రాతినిధ్యం**

ఎస్సీ మహిళలు అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లాలో 4.82 లక్షలు, గుంటూరు 4.81 లక్షలు, కృష్ణా జిల్లాలో 4.35 లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 4.13 లక్షల మంది ఉన్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా ఈ జిల్లాల నుంచి ఎస్సీ మహిళలకు ప్రాతినిధ్యం దక్కవచ్చు. రాష్ట్రంలో మొత్తం ఎస్టీ జనాభా 27.40 లక్షలు. ప్రస్తుతం అరకు నియోజక వర్గం ఎస్టీలకు కేటాయించారు. ఎస్టీలు అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 6.18 లక్షలు మంది ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 2.97 లక్షలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 2.85 లక్షలు, గుంటూరు జిల్లాలో 2.47 లక్షలు, విజయనగరం జిల్లాలో 2.35 లక్షల మంది ఎస్టీలున్నారు. ఎస్టీ మహిళల జనాభా అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 3.16 లక్షలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1.40 లక్షలు ఉంది.

## ఏపీలో నేటి నుంచే జనగణన

-మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 8వ సెన్సస్ ఇది. జనాభా గణన ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈలోగా ఇంటి లెక్కలు పూర్తవుతాయి. సెన్సస్ ప్రక్రియకు ప్రజలు పూర్తిగా సహకరించాలి. ఇంటి నంబర్ల నమోదు ప్రక్రియకు ఎలాంటి అడ్డంకులు పెట్టవద్దు. సెన్సస్ సమాచారమే ప్రభుత్వ పథకాలకు కీలక ఆధారం. సెన్సస్‌కు అడ్డంకులు కల్పిస్తే క్రిమినల్ చర్యలు"

**ప్రజలంతా భాగస్వాములు కావాలి**

జనగణన 2027 తొలిదశలో భాగంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. జనగణనలో తొలిసారిగా ఆన్‌లైన్ విధానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. https://se.census.gov.in పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని చెప్పారు. దీనివల్ల సమయం ఆదాతో పాటు దోష రహితంగా కచ్చితమైన డేటా లభిస్తుందని వివరించారు. 34 అంశాలను ఈ గణన ద్వారా ప్రజలు తమ వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టరు అన్నారు. స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని 16వ తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ, ఎంపీపీలు, ఛైర్‌పర్సన్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను స్వీయ గణనలో భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. అలాగే 17వ తేదీన సచివాలయ సిబ్బంది, హెచ్‌వోడీ కార్యాల యాల సిబ్బంది, జిల్లా కార్యాలయాల సిబ్బంది, మండల కార్యాలయాల సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇలా ఏప్రిల్ 30వ తేదీ వరకు వివిధ వర్గాల ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## పక్కా వ్యూహాలతో తమ్ముళ్లు..

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు అటాక్ అనేది ఆ పార్టీ స్ట్రాటజీ కాదు. రాజకీయ విమర్శలు వస్తే దానికి ధీటైన కౌంటర్ ఇవ్వడమే ఆ పార్టీ నేతలు చేసే పని. కానీ ఇటీవల పరిణామాలు చూస్తుంటే మాత్రం ముందే టిడిపి మంత్రులు అటాక్ చేయడం చూస్తుంటే మాత్రం ప్రత్యేక వ్యూహం ఉన్నట్టు అర్థమవుతుంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన తర్వాత రకరకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. సరిగ్గా అదే సమయంలో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సెగలు పుట్టించాయి. అయితే ఆయన ఒక్కడే కాదు. ఆ తరువాత మంత్రి పయ్యావుల కేశవ్. అటు తరువాత మంత్రి వంగలపూడి అనిత, చివరకు నిమ్మల రామానాయుడు.. ఇలా అంతా వరుసగా మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా టిడిపి మంత్రులు ఈ తరహా అటాక్ చేయడం వైసీపీకి నిద్ర పట్టడం లేదు.సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువగా కౌంటర్ అటాక్ ఉంటుంది. దీనిపైనైనా మూకుమ్మడి దాడి ఆ పార్టీ పుణ్యమే. అది వారికి అలవాటైన విద్య కూడా. కానీ టిడిపి మాత్రం అలాంటి విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడమే. అదేపనిగా దానిని లాగి బయటకు ప్రచారం చేయడం ఉండదు. కానీ ఫస్ట్ టైం టిడిపి మంత్రులు అటాక్ చేయడం ప్రారంభించారు. తండ్రి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంత ఆరాటపడ్డారు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఏవిధంగా మాట్లాడారు అన్న విషయాలను గుర్తు చేస్తూ అచ్చెనాయుడు చేసిన కామెంట్స్ ఏపీ పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. తరువాత అదే స్థాయిలో మాట్లాడారు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత. చివరకు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా హత్య గురించి ప్రస్తావిస్తూ వైసిపి పై విమర్శలు చేశారు.అయితే ఈ మొత్తం పరిణామాలతో మావిగన్ రాజధాని ప్రతిపాదన హైలెట్ అయింది. దానికి వ్యతిరేక ప్రచారం తోడైంది. వాస్తవానికి మావిగన్ పై వచ్చిన వ్యతిరేకతను.. అనుకూలంగా మార్చుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మూడు నెలల పాటు దానికి టార్గెట్ పెట్టుకుంది. అదే పనిగా మావిగన్ ప్రచారం చేస్తే ప్రజల్లో క్రమేపి సానుకూలత వస్తుందని అంచనా వేసింది.

# మండల పరిధిలో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయలి

**- అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి**

**- తో మారెడ్డి జోగిరెడ్డి సమీక్ష**



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 15

సింహాద్రిపురం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవోతో మాట్లాడుతూ మండల పరిధిలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని, పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా మండల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నష్టాలు తప్పవంటున్న మామిడి పంట రైతులు



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 15: ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా మామిడి పూత పూసింది. ఆ పూతను చూసి రైతులు మురిసిపోయారు. అయితే, తేనే మంచు కారణంగా చాలా వరకూ పూత మాడిపోయింది. మిగిలి ఉన్న పూత పిందెలుగా మారగా.. తెగుళ్లతో అవి కూడా చాలావరకూ రాలిపోయాయి. ప్రతి సంవత్సరం జిల్లా నుంచి బంగినపల్లి, సువర్ణరేఖ తదితర రకాలు బిలాయి, బరంపురం, కోల్‌కతా, ఢిల్లీ, కర్ణాటక వంటి ప్రాంతాలకు ఎగుమతి అవుతుంటాయి. అయితే, ఈ ఏడాది మామిడి చెట్లకు పెద్దగా కాయలు లేకపోవడంతో దిగుబడి పూర్తిగా తగ్గే అవకాశం ఉంది. గతేడాది ఎకరానికి నాలుగు టన్నుల దిగుబడి రాగా, ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం టన్నున్నర వస్తుందని రైతులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల తమకు నష్టాలు తప్పవని వాపోతున్నారు. మరోపక్క ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా విదేశాలకు మామిడి ఎగుమతులపై అనిశ్చితి ఏర్పడింది. ప్రస్తుతం పణుకుల రకాలు మార్కెట్‌లోకి వచ్చాయి. ఇవి టన్ను రూ. 40 వేలు పలుకుతున్నాయి. ఒకపక్క దిగుబడి తగ్గడం, మరోపక్క ధరలో అనిశ్చితి వల్ల ఈ ఏడాది పెట్టుబడులు సైతం రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు రావు: ప్రస్తుతం మామిడి తోటల్లో కాడలు తప్ప కాయల్లేవు. గతేడాది కంటే కేవలం 40 శాతం దిగుబడి వస్తుంది. దీంతో పూత, కాయలు నిలవడానికి, తెగుళ్లు రాకుండా సస్యరక్షణకు, ఇతర పనులకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి ఏర్పడింది. బంగినపల్లి, సువర్ణరేఖ రకాల ధర ఎలా ఉంటుందో తెలియదు. యుద్ధ పరిస్థితులు సైతం ధరపై ప్రభావం చూపుతాయి. తోటల వల్ల ఈ ఏడాది నష్టాలే మిగిలాయి.

## పట్టుదల శ్రమతో సాధించిన విజయం మీ భవిష్యత్తుకు పునాది

**- ఉన్నత విద్యలో రాణిస్తూ, మీ లక్ష్యాలను చేరుకోవాలి**

**- ఇంటర్ విద్యార్థులుకు వేల్పుల రాము శుభాకాంక్షలు**



వేముల కదిలించే వార్తఏప్రిల్ 15: ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి( వేల్పుల రాము ) హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో సాధించిన ఈ విజయం మీ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ఇంటర్ కోర్సు అనేది విద్యార్థి జీవితంలో ఒక సాధారణ దశ కాదని,అది భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక మలుపు అని అన్నారు. ఈ దశలో నేర్చుకున్న మంచి విలువలు, అలవాట్లు, జ్ఞానం మీ జీవితాన్ని ఉన్నత స్థానాలవైపు తీసుకెళుతాయని ఆయన స్పష్టం చేశారు. ఇదే ఉత్సాహంతో ఉన్నత విద్యలో రాణిస్తూ, మీ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా మీ ప్రతిభను చాటుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఫలితాల్లో ఆశించిన మార్కులు రాకపోయినా లేదా ఉత్తీర్ణత సాధించలేకపోయినా నిరుత్సాహపడవద్దని సూచిస్తూ ప్రతి అపజయం వెనుక ఒక గొప్ప విజయం దాగి ఉంటుందని గుర్తుచేశారు. ధైర్యం కోల్పోకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగితే విజయాలను అందుకోవచ్చు అన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా రామగోపాల్ రెడ్డి

**- యువతను అనుభవజ్ఞులను సమన్వయం చేయడంలో తదేప ప్రత్యేక శైలి**

**- ప్రశంసలతో కూడిన అభినందనలు తెలిపిన జ్ఞానేశ్వర్ నాయుడు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

యువతను మరియు అనుభవజ్ఞులను సమన్వయపరుస్తూ తెదేపా అధినాయకత్వం తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని నియమించడం పట్ల ప్రశంసలతో కూడిన అభినందనలను తెదేపా నేత జ్ఞానేశ్వరాయుడు తెలియజేశారు. క్రమశిక్షణ, అంకితభావం కలిగిన నాయకత్వానికి పెద్దపీట వేస్తూ, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సేవలపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ బలోపేతం కోసం యువతను, అనుభవజ్ఞులను సమన్వయం చేస్తూ, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువనేత నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ




తొండూరు కదిలించే వార్త ఏప్రిల్ 15 తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో బుధవారం జాతీయ ఉపాధి హామీ పథక కూలీలకు ఆశా కార్యకర్తలు రమాదేవి, వరలక్ష్మి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జామునే పనులు చేసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి పడకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. తరచూ నీరు తాగాలని,వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లతో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందవచ్చునన్నారు.

# నాయకత్వానికి విధేయుడు-కార్యకర్తలకు ఆత్మీయుడు.

**- పదవి ఆయనకు అలంకారం-ఆయన కృషి పార్టీకి వెన్నుముక**

**- ప్రజా నాయకుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

**- శుభాభినందనలు తెలిపిన బొజ్జ మైసూరా రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ప్రజా నాయకుడు నాయకత్వానికి విధేయుడు-కార్యకర్తలకు ఆత్మీయుడు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూర్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జ మైసూర్ రెడ్డి మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ పతాకాన్ని గుండెల్లో మోస్తూ, పసుపు జెండా పరిరక్షణే శ్వాసగా, క్రమశిక్షణే ధ్యేయంగా సాగుతున్న ఒక అజేయ ప్రయాణానికి నేడు సముచిత గుర్తింపు లభించింది. కడప గడ్డపై ప్రజా గొంతుకగా మారి, విద్యార్థి దశ నుంచే లితెలుగు యువత స్ఫూర్తితో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, నేడు జాతీయ స్థాయి పదవిని అధిరోహించడం ప్రతి కార్యకర్త గర్వించదగ్గ విషయంఅని,పదవి ఆయనకు అలంకారం ఆయన కృషి పార్టీకి వెన్నుముక అని, రామగోపాల్ రెడ్డి కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, క్లిష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన నమ్మకమైన సేనానిఆయనవ్యక్తిత్వంకార్యకర్తలతో ఆయనకున్న ఆత్మీయ అనుబంధం, ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొట్టే రాజకీయ చతురత ఆయనను ఒక విశిష్టమైన నేతగా తీర్చిదిద్దాయి. పదవుల కోసం పాకులాడకుండా, పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పని చేసే ఆయన నిబద్ధతకు ఈ జాతీయ ఉపాధ్యక్ష పదవి ఒక కిరీటం వంటిది,నాయకత్వంపై అచంచల విశ్వాసం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న మన ప్రియతమ నేత, తెలుగుజాతిగర్వించదగ్గ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కి మరియు పార్టీ భవిష్యత్ ఆశాకిరణం నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, కార్యకర్త కష్టాన్ని గుర్తించి, వారికి తగిన గౌరవాన్ని అందించడంలో చంద్రబాబు నాయుడు దూరదృష్టి మరోసారి రుజువైంది. నాయకత్వానికి విధేయుడు.. కార్యకర్తలకు ఆత్మీయుడు.. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాట యోధుడు.. మన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అని తెలుపుతూ అభినందనలు తెలిపారు.

# నూర్ భాషా సంఘం పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15 నూరు బాషా సంఘ కులస్తులు పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని లబ్ధిదారులు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితేపులివెందుల స్థానిక ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి జయమ్మ కాలనీలో ఉన్నటువంటి నూర్ భాషా కుల సంఘీయుడైన నిరుపేద కుటుంబానికి చెందిన హాఫీ జుల్లా కుటుంబానికి పులివెందుల పట్టణ నూర్ భాషా సంఘం కులస్తుల సహకారంతో 13,300 ఆర్థిక సాయం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ పట్టణ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ టైలర్ బాదల్లా మెకానిక్ ఇలాహి రోటరీ పురం బాబయ్య కోడిగుడ్ల సంపత్ బేల్దారి నాగయ్య ఆర్ఎంపీ డాక్టర్ బాబా ఖాదరవల్లి పి బి సి లింగాల బాబు లింగాల అస్సాన్ చింతకుంట బాబు అబ్దుల్లా అందరూ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగినది. అలాగే ఈ ఈ సమస్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగినది ఆ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# హరిహర సుతునికి పంచామృతాభిషేకాలు

**- ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి,మధు,గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ దాతల సేవలు అభినందనీయం

**- ప్రభుత్వ పాఠశాలకు రూ. 10 వేల విరాళం**







పులివెందుల, కదిలించే వార్త ఏప్రిల్ 15: పులివెందులలోని అహోబిలాపురం మెయిన్ గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం పులివెందుల వాసవి క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మార్చి 1వ తేదీ నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు చల్లని మజ్జిగను అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యుల సేవా దృక్పథాన్ని పాఠశాల యాజమాన్యం కొనియాడింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారు పాఠశాల కు రూ. 10,000/- నగదును విరాళంగా అందజేశారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వాసవి క్లబ్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలేపాటి హరిబాబు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేశ శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణామూర్తి,సరస్వతీ పథకం నిర్వాహకులు మేడం దినేష్ కుమార్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం,రీజినల్ చైర్ పర్సన్ సగల మహేంద్ర బాబు, జోనల్ చైర్ పర్సన్ రొట్టెల వినోద్ కుమార్,క్లబ్ సెక్రటరీ పబ్బతి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ మెంటా హరి కిషన్, సభ్యులు రాజశేఖర్ గుప్తా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో తపస్య జూనియర్ కాలేజీ ప్రభంజనం

**- జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఏ. చంద్ర ప్రసాద్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15 ఇంటర్ ఫలితాల్లో పులివెందుల తపస్య జూనియర్ కాలేజీ మార్కుల ప్రభంజనం సాధించినట్లు జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఏ. చంద్ర ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని తపస్య జూనియర్ కాలేజీలో బుధవారం ప్రకటించినటువంటి ఇంటర్ మార్కులలో మార్కుల సునామి సృష్టించడం జరిగింది. గడచిన మూడు సంవత్సరాలుగా హ్యాట్రిక్ తో తపస్య జూనియర్ కాలేజీ పులివెందుల పట్టణంలోని ఘనవిజయమైన మార్కులతో విద్యార్థి లోకానికే వెన్నెలగా నిలిచింది. ప్రకటించినటువంటి మార్కుల విధంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఫలితాల్లో కె, నాగబ్రహ్మ నిక్షిప్త 465/470 , బి గౌతమ్ రెడ్డి 465/470, సి రక్షిత 450/470 ,ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కె. ఉత్రేక్ష 986/1000 ,జి భవ్య శ్రీ 956/1000, విద్యార్థులు ఇలాంటి మంచి మార్కులు సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని తపస్య జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఏ. చంద్ర ప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తపస్య జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఏ చంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతు ముందు ముందు ఇలాంటి విజయాలు మరెన్నో సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి మార్కులు విద్యార్థులు సాధించడానికి కారకులైన తపస్య జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయులకు మరియు అన్ని విధాల సహకరించినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో తపస్యప్రిన్సిపల్ బి. రవిశంకర్ రెడ్డి. మరియు ప్రిన్సిపల్ సి వి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిలవలపై అవగాహన కార్యక్రమం

**- జలధర కు సంబంధించి గ్రామ పటము**



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 15 సింహాద్రిపురం గ్రామపంచాయతీ లొ జలధర కు సంబంధించి గ్రామ పటము గీయడం జరిగినది .ఈ కార్యక్రమాలకు మారెడ్డి జోగి రెడ్డి ఎంపీడీవో ఏపీ ఓ టి ఏ లు మైనర్ ఇరిగేషన్ ఏఈ నాగరాజు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సభలు మరియు చిత్రపటాలు వేసి నీటిని నిల్వ ఎలా ఉంచాలి? దాని సంబంధించిన వివరాలు ప్రజలకు తెలియజేయడమైనది దానివలన భూమిలో నీరు పెరిగి తాగునీరు సాగునీరు పెరుగుతుందని తెలియజేయడము అయినది. ఈ కార్యక్రమంలో ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

## - ఫైర్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

వేసవి కాలంలో అధికంగా సంభవించే అగ్నిప్ర మాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరుగుతుందని ఫైర్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారంఅగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు బుధవారం ఫైర్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని మెయిన్ బజారు , పూల అంగళ్లు సర్కిల్ , బోలె వార్డు ,పాత బస్టాండ్ దగ్గర ప్రధాన కూడళ్ళు యందు కరపత్రం లు పంచి, వాల్ పోస్టర్స్ అంటించి ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ,అగ్నిప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశా రు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలను అదుపులోకి తీసుకవ చ్చి భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగనిండిన గదుల్లో నుంచి బయటపడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు- సమర్ధ నాయకుడు నారా లోకేష్

## - తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి శుభాభినందనలు

## - పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

తండ్రికి తగ్గ తనయుడు, సమర్థ నాయకుడు యువ నేత మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడిన శుభ సందర్భంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకవైపు పార్టీని మరోవైపు తన శాఖను ఎంతో బాధ్యతగా నిర్వర్తిస్తూ అందరికీ ఆయన స్ఫూర్తిగా నిలుస్తున్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టేందుకు లోకేష్ చేస్తున్న కృషి నిజంగా అభినంద ీనీయం. రాష్ట్ర యువతకు ఉద్యోగాల కల్పనకు, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు

అహర్నిశలు ఆయన కష్టపడుతున్నారు. టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్ నాయకత్వం, ఆలోచనలతో , పార్టీ మరింత శక్తిమం తంగా మారు తుందనడం లో ఎలాంటి సందేహం లేదు అని, తండ్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రజాక్షేత్రంలో స్థిరస్థాయిగా నిలిచిపోతారనినారా లోకేష్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ దళితుల సంక్షేమానికి పెద్దపీట

## - నిబద్ధతగా పనిచేస్తున్న బీటెక్ రవి పై బురదజల్లడం మానుకోవాలి

## - బీటెక్ రవికి వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

## - కూటమి ఎస్సీ నేతల డిమాండ్




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15:

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పులివెందులలో చోటుచేసుకున్న పరిణామాలపై కూటమి ఎస్సీ నాయకులు తీవ్రంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పై వైకాపా నాయకులు చేస్తున్న విమర్శలను వారు తప్పుబట్టారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅంబకపల్లి మునయ్య,ఎస్సీ సెల్ నాయకుడు మిద్దె మురళి, తాలూకా ఎస్సీ అధ్యక్షుడు బాలుడు,మాజీ కార్యదర్శిరామాంజనేయులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ లు మాట్లాడుతూ ?రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క పార్టీకో,వర్గానికో పరిమితమైన వారు కాదని,ఆయన దేశం గర్వించదగ్గ మహనీయుడని నేతలు స్పష్టం చేశారు.అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీటెక్ రవి అభ్యంతరం తెలపడంలో ఎలాంటి తప్పు లేదని తెలిపారు.పులివెందులలో వైకాపా నాయకులకు ప్రజల్లో తిరగడానికి ఏ అంశంలేకపోవడంతోనే ఇలా మహనీయుల విగ్రహాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.బీటెక్ రవి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని,నిజానికి అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ప్రచారం చేసి దళిత సమాజాన్ని అవమానించినందుకు వైకాపా నాయకులే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుండి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,నిబద్ధతతో పనిచేస్తున్న బీటెక్ రవి పై బురదజల్లడం మానుకోవాలని వారు హెచ్చరించారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను రాజకీయాలకు వేదికగా మార్చవద్దని,ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు సూచించారు.

# ఇంటర్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన శ్రీ సాయి చైతన్య

## - మొదట సారి బైపీసీ లో స్టేట్ 2 ర్యాంక్ కైవసం

## - పులివెందుల ప్రతిష్టను పెంచిన శ్రీ సాయి చైతన్య కళాశాల





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పులివెందుల పట్టణముకు చెందిన శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల చరిత్ర సృష్టిస్తూ స్టేట్ రెండవ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించింది. మొదటి సారి స్టేట్ ర్యాంక్ సాధించి రాష్ట్ర వ్యాప్తంగా పులివెందుల ప్రతిష్ట ను పెంచిన కళాశాల గా శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల నిలిచింది. బుధవారం విడుదల అయిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఏ .హాఫ్సా బేగం విద్యార్థిని 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించి స్టేట్స్ రెండవ ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల నందు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కరెస్పాండెంట్ ఏ.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో మొదటి సారి స్టేట్ ర్యాంక్ సాధించి పులివెందుల ప్రతిష్ఠను పెంచడం సంతోష కరంగా ఉందని తెలిపారు. అనంతరం ఆయన కళాశాల ఇంటర్ ఫలితాలను వెల్లడించారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగం నందు బి .అభిషేక్ రెడ్డి విద్యార్థి 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించగా బైపిసి విభాగంలో హెచ్. సాహితి అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించగా సి.ఈ. సి విభాగంలో ఏ.దక్ష అక్షయ రెడ్డి అనే విద్యార్థి 1000 మార్కులకు గాను 956 మార్కులు సాధించి టౌన్ టాపర్స్ గా నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగం నందు వి గంగాధర్ రెడ్డి విద్యార్థి 470 మార్కులకు గాను 464 మార్కులు , బై.పి.సి విభాగంలో ఏ. హప్సానా బేగం 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించగా సి.ఈ.సి విభాగంలో టి. రెడ్డి తన్విక విద్యార్థిని 500 మార్కులకు గాను 480 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచారు. స్టేట్ ర్యాంకులతో పాటు టౌన్ టాపర్ గా నిలిచిన విద్యార్థు లకు కళాశాల కరస్పాండెంట్ ఏ.నారాయణరెడ్డి, డైరెక్టర్ ఏ. నీరజ రెడ్డి, డైరెక్టర్ పి.వి. సుబ్బారెడ్డి ప్రిన్సిపాల్ శేషిరెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యందు కరస్పాండెంట్ మరియు అధ్యాపకుల బృందం అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన విద్యార్థుల తల్లి దండ్రులకు అధ్యాపక బృందానికి కరెస్పాండెంట్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కర్రెస్పాండంట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కళాశాల లో చేరే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఇవ్వడం కోసం పక్కా ప్రణాళికలతో మరింత కృషి చేసి వచ్చే ఏడాది కూడా ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

# గర్భవతులకు పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన సదస్సు

## - ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు పోషకాహారం ఇవ్వాలి



తొండూరుకదిలించే వార్త ఎప్రిల్ 15 :

ఆరు నెలల తర్వాత పిల్లలకు తల్లిపాలతోపాటు పోషకాహారం ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి పేర్కొన్నారు. బుధవారం తొండూరు మండల పరిధిలోని కృష్ణంగారిపల్లె, గుండ్లమడుగు గ్రామాల్లోని అంగనవాడి కేంద్రాలలో గర్భవతులు తల్లులకు పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వెయ్యి రోజుల ఆరోగ్య సంరక్షణ,పోషకాహారం,గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం,తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందితో కలిసి పోషణ పక్వాడా కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు, గర్భవతులు ,తల్లులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే నా ప్రధాన అజెండా

## - పట్టణంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే స్పందిస్తా

## - బకరాపురంలో రహదారి మరమ్మత్తులు

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదరెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15:

పులివెందుల పట్టణంలోని బకరాపురం థమ్సప్ గోడౌన్ ఆపోజిట్ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై టీడీపీ నాయకత్వం తక్షణమే స్పందించింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు ఆ రోడ్డుకు బుధవారం గుట్ల మధు సూదరెడ్డి సొంత నిధులలతో మరమ్మత్తులు చేపట్టారు.గత కొంతకాలంగా ఈ దారి గుంతలమయంగా మారి వాహన దారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ఈ సమస్యను గుర్తించిన బీటెక్ రవి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగూట్ల మధుసూదన రెడ్డి స్వయంగా పర్యవేక్షించి రోడ్డు మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు.ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలే ప్రధాన అజెండాగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని,ఎక్కడ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.రహదారి మరమ్మత్తులతో ఇబ్బందులు తొలగిపోవడంతో స్థానిక ప్రజలు బీటెక్ రవి కి మరియు టీడీపీ నేత మధుసూదన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేట్ కు ధీటుగా సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు

## - 82% ఉత్తీర్ణత...టాప్ మార్కులతో విద్యార్థుల హవా!

## - 1000లో 987 మార్కులతో స్టేట్ స్థాయి ప్రతిభ




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో పులివెందుల పట్టణంలోని వైయస్ వెంకట్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను నిరూపించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి కళాశాల నుండి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 199 మంది ఉత్తీర్ణులై 82% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది గత సంవత్సరాలతో పోల్చితే మంచి ఉత్తమ ఫలితాలు నమోదు అయ్యాయి. ద్వితీయ సంవత్సరం బై.పి.సి విభాగానికి చెందిన ఎస్ . హలీమా సాధియా అనే విద్యార్థిని 1000మార్కులకు గాను 987 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎంపీసి విభాగంలో ఎమ్. జ్యోస్న , 



వై.శైలజ అనే విద్యార్థులు 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే సీఈసీ విభాగంలో ఎస్ . చైతన్య 1000 మార్కులకు గాను 952 మార్కులు, హెచ్ఈసి విభాగంలో ఆర్ . సునీత అనే విద్యార్థినీ 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకు న్నారు.ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో పి.తన్విత 470 మార్కులకు గాను 455, బై పి సి లో ఎస్ . అర్షియా 455 కు గాను 439, సి ఈ సి లో సి .రెడ్డి కుందన 500 లకు గాను 490, హెచ్ ఈ సి లో బి. రజిత 500లకు గాను 472 మార్కులు సాధించి సంచలన ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనపరచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. అలాగే ఈ విధంగా జిల్లాలోనే అత్యధిక ఫలితాలను సాధించిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఎస్.అనిత, వై. నాగేంద్ర మ్మ , వై.రామచంద్రారెడ్డి, ఎమ్. బాలదస్తగిరి, టి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ విద్యార్థుల జాతీయ స్థాయి విజయ ఘనత.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

భారత ప్రభుత్వం నిర్వహించిన ప్రతిష్ఠాత్మకమైన మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ 2026 పోటీలలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి చెందిన 30 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ మేధస్సు, విశ్లేషణా సామర్థ్యం, బడ్జెట్‌పై లోతైన అవగాహనతో ప్రత్యేక గుర్తింపు పొందడం గర్వకారణంగా నిలిచింది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ఫైనల్ రౌండ్ పోటీలలో విద్యార్థులు ఉన్నత స్థాయి సంభాషణలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ స్థాయిలో తమ ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తపరచే అరుదైన మరియు గౌరవప్రదమైన అవకాశాన్ని పొందారు. దేశ బడ్జెట్ పై సామాన్య ప్రజలకు యువతకు సంబంధించిన కీలక అంశాలపై మరియు సమాజ అభివృద్ధికి దోహదపడే సూచనలు చేశారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ట్రిపుల్ ఐటీ, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు అంకితభావం ఈ విజయానికి కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయంతో ట్రిపుల్ ఐటీ, ఆర్కే వ్యాలీ మరోసారి విద్యా రంగంలో తన ప్రతిష్ఠను చాటుకుని, విద్యార్థుల ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టిన సంస్థగా గుర్తింపు పొందిందని పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్ తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యాధికారి రమేష్ కైలాస్, డా. కోనప్పమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ చైతన్య పూర్వ విద్యార్థుల ప్రతిభ.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

నేడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో వేంపల్లె శ్రీ చైతన్య పూర్వపు విద్యార్థులు తమ ప్రతిభ ను చాటుకున్నారని పాఠశాల కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలియ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితా లలో జి.సాయనాథ , పి. గురుభావన - 465 /470 మార్కులు , ఎం.సాయి శరత్ శివనారాయణ , సి. బాబు రెడ్డి -463 /470 , కె. లిఖిత-462 /470 ,దీక్షిత-461, ఉదయ్ అర్జున్-460. మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో చీ . ప్రశాంత్ - 988 /1000 , చీ .వినయ్ కుమార్ -987 /1000 , ఖ . చెన్న కేశవరెడ్డి -986 / 1000 పి.పద్మేశ్- 984 / 1000, తహసీన్ - 982, లోకేశ్వర్ రెడ్డి -980- మార్కులు సాధించారు . ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల కరెస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి ఈ విజయాన్ని ప్రేరణగా మార్చుకోవాలని మేము కోరుకుంటున్నాము. విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారు మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుతారని మేము విశ్వసిస్తున్నాం. మా పాఠశాల పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్స్ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు .

# ఆలయాల నిర్మాణాలకు అభివృద్ధికి సహకరించండి

**- దేవదాయ శాఖ మంత్రికి వినతి**

**- టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరి వెంకటరామిరెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 10

పులివెందుల మున్సిపాలిటీ, మండల పరిధిలోని నూతనంగా నిర్మించబోవు మరియు ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రితో ఆలయాల విషయాలను వివరిస్తూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు,బ్రాహ్మణపల్లి బి సి కాలనీ లో నూతన శ్రీ రామ దేవాలయం నిర్మించటానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 20 లక్షల రూపాయలు కేటాయించాలని అభ్యర్థిస్తూ, అదేవిధంగా మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామం లోని భవాని సమేత మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయానికి గత ప్రభుత్వంలో 30 లక్షలు స్థానిక ప్రజలు మాచింగ్ గ్రాంట్ కట్టియున్నారు, కావున ప్రభుత్వం దానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలని వినతి పత్రాన్ని అందిస్తూ విన్నవించారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి తొందరలోనే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోపులివెందుల మండల పార్టీ కన్వీనర్ మార్తాల జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి పచ్చ పత్రికకు కనపడలేదు.

**- మాజీ ఎంపిపి గోగుల కోండయ్య**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

జగన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి కూటమికి చెందిన పచ్చ పత్రికకు కనపడలేదని మాజీ ఎంపిపి గోగుల కోండయ్య, ఎంపిటిసిలు భారతి, రహంతుల్లా ఖాన్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టించేందుకు కూటమికి చెందిన పచ్చ పత్రిక లేని పోని రాతలు రాస్తున్నట్లు ఆరోపించారు. జగన్ రెడ్డి గాలికి వదిలేసిన రోడ్డు పనులను చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేస్తున్నదని అవాస్తవం వార్తలు రాయడం సరైనది కాదన్నారు. జగన్ రెడ్డి చేసిన పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని అ వాస్తవ వార్తలు ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రచురించడం పూర్తి అవాస్తవం అన్నారు. మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో వేంపల్లె ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. తర్వాత జగన్ మోహన్ రెడ్డి పాలనలో కూడ వేంపల్లె మండల వ్యాప్తంగా మరింత అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రస్తుతం కొత్తగా చేసిన అభివృద్ధి పనులు ఏమి లేవని చెప్పారు. పత్రిక, టీవి అనేది ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కాని ప్రజలను తప్పుదోవ పట్టించేటట్లు ఉండకూడదని చెప్పారు. వేంపల్లిలో అభివృద్ధి జరిగిందంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల మాత్రమే జరిగిందని తెలిపారు. పెన్ను, పేపర్ చేతుల్లో ఉందని ఇష్టం వచ్చిన రాతలు రాస్తే ఊరుకునే ప్రసిక్తే లేదని చెప్పారు. రోడ్డు పనులు వైసీపీ ప్రభుత్వ పాలనలో 90 శాతం పూర్తి చేశారని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి చూపించేందుకు తాము ఆంధ్ర జ్యోతి పత్రికకు చూపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. గండి క్షేత్రానికి జగన్ మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆలయాన్ని నిర్మిస్తే 10 లక్షలు ఖర్చుపెట్టి ఆలయాన్ని ప్రారంభం కూడా చేయలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. వేంపల్లెలో ఉర్దూ ఇంటర్మీడియట్ కళాశాల, జడ్పీ హైస్కూల్, బాలికల హైస్కూల్ , బస్టాండ్, పార్కు పనులు పూర్తి కావడంతో పాటు 70 శాతం పూర్తి అయిన డిగ్రీ కళాశాల పనులు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కాలంలో ఎటువంటి అభివృద్ధి చేశారో చిన్న పిల్లవాడిని అడిగిన చెపుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా ఉండి అ వాస్తవాలను ప్రచురించడం దుర్మార్గమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిటిసి కటిక చంద్ర, మాజీ వార్డు మెంబర్లు సునీల్, నరసింహ గౌడ్, బాబయ్య, ఉమర్, వైసీపీ నేత బాబు పాల్గొన్నారు.

# ప్రసార మాధ్యమాలలో తప్పుడు పోస్టులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**- పోలీస్ కి వినతిపత్రం అందించిన పులివెందుల వైకాపా నాయకులు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 15

వివిధ ప్రసారమాధ్యమాలలో వైకాపా ప్రతిష్టను మరియు మా అధినాయకుల వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పులివెందుల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి వైకాపా నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో బీసీ రెడ్డి అనే ఫేస్బుక్ యూజర్, ఎంపీ న్యూస్, థింక్ ఆంధ్ర అనే మీడియా ఛానల్, సోషల్ మీడియా ఖాతా, ఫేస్బుక్ ఖాతా ద్వారా మా పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి, వై.యస్. భారతి రెడ్డి మరియు వై.యస్. అవినాష్ రెడ్డి పై, వైసీపీ నాయకులకు, మా పార్టీ కి సంబంధించిన అసభ్యకరమైన, అవమానకరమైన, తప్పుడు ఆరోపణలతో కూడిన తప్పుడు పోస్టులు పెడుతూ మా నాయకుల గౌరవానికి, మా మనోభావాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని,సమాజంలో మా పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా పోస్ట్ చేయబడుతున్నాయని, మా పార్టీ వర్గాల్లో ద్వేషం, ఉద్రిక్తతలు రేకెత్తించే విధంగాఈ చర్యలు భారతీయ శిక్షాస్మృతి క్రింది సెక్షన్ 504 -- ఉద్దేశపూర్వక అవమానం, సెక్షన్ 505 -- ప్రజల్లో అసంతృప్తి రేపే ప్రకటనలు, ఐటి యాక్ట్ 2000 -- సెక్షన్ 66, 67 (సోషల్ మీడియా దుర్వినియోగం) తదితర నేరాలకు సంబంధించి పై తెలిపిన వ్యక్తిపై, మీడియా పై వెంటనే కేసు నమోదు చేసి, ఆ పోస్టులను తొలగించేలా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మైనార్టీ నాయకుడు రసూల్, చంద్రమౌళి, హాఫీజ్ మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం - మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన ఈ ఈ ప్రసాద్ రెడ్డి






పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 15

వేసవి కాలంలో ముఖ్యంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పై విద్యుత్ అధికారులు ఆదేశాల మేరకు చలివేంద్రం,మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ ఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పులివెందుల పట్టణం లోని స్థానిక విద్యుత్ కార్యాలయం ఆవరణలో బుధవారం చలివేంద్రం ,మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో ప్రజల దృశ్య చలి వేంద్రం, మజ్జిగ ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పౌరులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ గురు మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లైన్ మెన్ నాగేష్ రెడ్డి, విఆర్ఓ సిబ్బంది లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు

## రామకీర్తన హత్య పై నిష్పక్షపాత విచారణ జరగాలి...

**- బాధితురాలి కుటుంబసభ్యులను ఓదార్చి అండగా నిలబడతామన్న గ్లోబల్ హోమం రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కోనయ్య**




కడప ఏప్రిల్ 15 కదిలించే వార్త

ప్రేమ ఉన్మాది చేతిలో హత్యకు గురైన రామ కీర్తన కేసు విషయంలో పోలీసులు నిష్పక్ష పాత విచారణ చేపట్టాలని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కోనయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కమిటీ ప్రతినిధులు జనసేన నాయకులతో కలిసి కాజీపేట మండలం, అగ్రహారం గ్రామంలోని ప్రేమోన్మాది ఆవుల వెంకటేష్ చేతిలో తీవ్ర హత్యకు గురైన రామకీర్తన కుటుంబ సభ్యులను కలిసి జరిగిన సంఘటన విషయాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన జనసేన నాయకుడు జీవీ రమణతో కలిసి మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం కడప జిల్లా ఖాజీపేటలో ఇంటర్ చదువుతున్న రామకీర్తన అనే బాలికను ఆంజనేయకొటాలు గ్రామస్తుడు ఆవుల వెంకటేష్ హత్య చేశారని . హత్యకు సహకరించిన వారిని కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ కమిషన్ తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు వీరు సుమోటోగా కేసు స్వీకరించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

## జీతం ఆయాకు... పని పిల్లలకు...?

## ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ సుష్మకుమారి



కడప ఏప్రిల్ 15 కదిలించే వార్త

కడప జిల్లా అట్లూరు మండలంలోని ఎస్ వెంకటాపురం, చెన్నేపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జీతం ఆయ తీసుకుంటే పని మాత్రం పిల్లలు చేస్తున్నారని

**ఈ విషయంపై అట్లూరు మండలం**

విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు శూన్యం.జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన రేపు చూస్తాం. తర్వాత చూస్తాం అనే మాటలతో అంటూ మూడు నెలల నుండి మాటలు చెబుతూ ఉన్నారే కానీ చర్యలు లేవని చెన్నేపల్లి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సుష్మకుమారి ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. మరో రెండు రోజుల్లో ఈ విషయంపై విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి వివరిస్తానని ఎస్ఎంసి కమిటీ చైర్మన్ అన్నారు.ఎస్ఎంసి కమిటీ సంతకాల సేకరించి డీఈఓ కి కంప్లైంట్ ఇవ్వడంతో ఆయా పనిచేస్తున్న ముద్దా గీతా తొలగించి కొత్త

**ఆయా గా ముద్దా విజయమ్మ నియమించారు.**

తర్వాత మూడవరోజుకు విజయమ్మను తొలగించి ఎస్ఎంసి తీర్మానం చేయకుండా, స్కూల్ హెడ్మాస్టర్, కమిటీ చైర్మన్ కు తెలియకుండా మళ్లీ ఆయా గా ముద్దా గీత నే ఎలా నియమించారనీ కమిటీ సభ్యులు ప్రశ్నించారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎంఈఓ ను సస్పెండ్ చేయాల్సిందిగా చెన్నేపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సుష్మ కుమారి, కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.

# కందుల శివానందరెడ్డి, కి ఘన నివాళి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

మాజీ శాసన సభ్యులు. పారిశ్రామిక వేత్త కళాశాలల అధినేత అయిన కీర్తి శేషులు కందుల శివానందరెడ్డి జయంతి సందర్భంగా కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐ లో ఘన నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం ఐటి ఐ లో ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులు శివానందరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి పూలతో నివాళులు అర్పించారు. టీ వెలమ వారి పల్లి మాజీ సర్పంచ్ రహీమ్ మాజీ ఈనాడు విలేఖరి విశ్వనాధ్ రెడ్డి అధ్యాపక సిబ్బంది చంద్రశేఖర్ ఉత్తమరెడ్డి అమరనాథ రెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. కందుల శివానంద రెడ్డి గ్రామీణ ప్రాంతంలో శిక్షణా సంస్థలు ఏర్పాటు చేయడం తో ఎంతో మంది విద్యార్థులు టెక్నికల్ విద్యను అభ్యశించి ఉద్యోగాలు పొందారనీ ప్రసాదరావు కందుల శివానందరెడ్డి సేవలును కొనియాడారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ' అక్షర ' ప్రభంజనం.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

నేడు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వేంపల్లె అక్షర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థీనీలు మంచి ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇయర్ బైపిసి కి చెందిన యన్.వసంత కుమారి 433/455 మార్కులు, యం.పి.సి కి చెందిన ఆర్ . భవజ్ఞ 447/470 మార్కులు , సి.ఈ.సి. గ్రూపు నుండి టి.గౌతమి 426/500 మార్కులతో అన్ని గ్రూప్ లలోను మండల స్థాయి లో మొదటి స్థానం లో నిలిచారుఅలాగే రెండవ సంవత్సరం కు యం.పి.సి కి చెందిన యన్. వైష్ణవి సుకన్య 968 మార్కులు , బైపిసి కి చెందిన 970మార్కులతో యస్. నిషాద్ మండల స్థాయి లో మొదటి స్థానం లో నిలిచారు. ఈ ఫలితాల పట్ల అక్షర బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి హర్షం వ్యక్తం చేశారు.

## భా.జ.పా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఇస్లావత్ పుష్పలత నాయక్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా వేంపల్లె మండలం బక్కన్నగారి పల్లె కు చెందిన పుష్పలత నాయక్ ను బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి నియమించారు. ఈ మేరకు కడప బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆమెకు నియామక పత్రం ఇచ్చారు. అనంతరం పుష్పలత నాయక్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు అలాగే తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవి ఇచ్చేందుకు కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి కి బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి కి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల పవన్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వేంపల్లె అగ్నిమాపక కేంద్రం.

**- ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి శివరాంరెడ్డి.**





వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

అగ్నిమాపక వారోత్సవాల సందర్భముగా రెండవ రోజు వేంపల్లె పట్టణములో ఉన్న ప్రధాన కూడళ్ళలో, ఎన్టీఆర్ సర్కిల్ మరియు రాయచోటి బైపాస్ రోడ్డు నందు మరియు వాహనముల స్టాండు నందు ఆఫీసర్ బి . శివరామిరెడ్డి ఆద్వర్యములో సిబ్బంది, వాహనంతో వెళ్ళి అక్కడ ఉన్న ప్రజలకు, మరియు అంగడి యజమానులకు రెస్క్యూ పద్ధతులను చేసి చూపించడ మైనది. అగ్నిమాపక నిరోధక చర్యల గురించి వివరముగా తెలియజేసి కరపత్రాలను పంచి అవగాహన కల్పించడమైనది అని తెలియజేశారు. కార్యక్రమములో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిప్రమాదము జరిగిన వెంటనే 101కి సమాచారం మరియు 9441768101 మరియు 8977728628 సమాచారమును తెలియజేయండి అని తెలిపారు.

## జలధార జల హారతి ద్వారా భూగర్భ జలాల పెంపు.

**- ఎంపీడీవో కులాయమ్మ.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15 వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామపంచాయతీలో జలధార జల హారతిలో భాగంగా చిత్రపటం ద్వారా చెరువులో పునరుద్ధరణ మరియు భూగర్భ జలాలు పెంచేందుకు వివరించడం జరిగినది. గ్రామ ప్రజలకు , రైతులు జల చిత్రపటం ద్వారా చెరువుల మరమ్మత్తులు పూడిక తీయడం, అలుగు రిపేర్లు ఫీడర్ చానల్స్ మరియు సప్లై చానల్స్ మొదలగు పనులు అవసరము ఉన్నచోట చేపట్టాలని తెలియజేయడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో సి యస్ ఓ రాజలక్ష్మి ,ఎంపిడిఓ కులాయమ్మ , వెలుగు సిబ్బంది ,ఎన్ ఆర్ ఈ జి యస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ , హార్టికల్చర్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.

# యువత బలోపేతానికి గురిచేయండి.

**- పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

జిల్లాలో తెలుగుదేశం పార్టీ యువజన విభాగం బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డిని సూచించారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు ను వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గ పాల్గొని పార్టీ ప్రతిష్టకు మరింత బాధ్యత వహించాలని శ్రీనివాసరావు సూచించారు.రాజంపేట తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ రెడ్డి,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 15

స్థానిక అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేపట్టారు. బుధవారం నంది మండలంకు చెందిన డాక్టర్ దయానా తల్లి చంద్ర లీలా 21వ వర్థంతి సందర్భంగా వేంపల్లెలోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ప్రతి ఎడాది అనాథ వృద్ధులకు తన తల్లి వర్థంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, ఐశ్వర్య, బిట్టుతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 2019 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని టిడిపి నిలబెట్టుకోవాలి.

**- టిప్పు సుల్తాన్ సర్కిల్ ఏర్పాటుపై బిజెపి టిడిపి జనసేన రాద్ధాంతం తగదు.**

**- ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా,**




కడప ఏప్రిల్ 15 కదిలించే వార్త

మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కడప అల్మాస్పేట్ సర్కిల్ ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా నామకరణ చేస్తామని హామీ ఇచ్చారు కాబట్టే కార్పొరేషన్ లో అల్మాస్పేట్ సర్కిల్ ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా తీర్మానం జరిగిందే తప్ప వేరే ఉద్దేశం ఏమీ లేదని ఇందుకోసం ఈ సర్కిల్ కు వ్యతిరేకంగా కొంతమంది బిజెపి టిడిపి జనసేన పార్టీలు వ్యతిరేకించడాన్ని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంతమంది బిజెపి టిడిపి జనసేన పార్టీలు అల్మాస్పేట్ సర్కిల్ ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా ప్రకటించి టిప్పు సుల్తాన్ తూపాన్ని గొప్పగా స్థాపిస్తామని 2019 ఎన్నికల ప్రచారంలో కడప అల్మాస్పేట్ సర్కిల్ సాక్షిగా చంద్రబాబు తో పాటు అమీర్ బాబు, ఆదినారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు మైనార్టీలకు హామీ ఇచ్చిన మాట తప్పినోళ్లు అవుతారని భవిష్యత్తులో టిడిపిని ముస్లింలు నమ్మరని ఆయన అన్నారు. వీటిపై కార్పొరేషన్ తీర్మానాన్ని అమలు చేయాలని వెంటనే అల్మాస్పేట్ సర్కిల్ ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా నామకరణ చేయాలని ఆప్ కి ఆవాజ్ డిమాండ్ చేస్తున్నది.

# ఆశాల వేతనం ఇవ్వాలి.

**- ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, అధ్యక్షులు యు. మరియమ్మ డిమాండ్.**



కడప ఏప్రిల్ 15 కదిలించే వార్త

జిల్లాలోని ఆశా కార్యకర్తలకు పెండింగ్లో ఉన్న మార్చి నెల వేతనం రూ 7200/- రూపాయలు, లెప్రసీ కరోనా అలవెన్సులు తక్షణం ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు యు.మరియమ్మ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రవి కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇన్చార్జి అధికారి రవికుమార్ తో ఆశాల సమస్యలను చర్చించి పరిష్కరించాలని కోరడమైనది. ఆశా ఉద్యోగం చేస్తూ సర్వీసులో మరణించిన ఆశా కార్యకర్తలకు గ్రాడ్యుటి లక్ష యాభై వేలు ఇవ్వాలని, వారి కుటుంబంలో కోడలు లేక కుమార్తెకు వారి స్థానంలోనే ఆశాగా నియమించాలని డిమాండ్ చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు క్లినిక్ లలో పనిచేసి సాయంత్రం నాలుగు నుండి ఫీల్డ్ లో సర్వేలు నిర్వహించాలని లేనిపక్షంలో ఉద్యోగం నుండి వైదొలగాలని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారని పనిభారం ఎక్కువై మానసిక వేదనతో అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. వేసవికాలం తీవ్రంగా ఉన్నందున వేసవి తీవ్రత తట్టుకునే పరికరాలను ఇచ్చి పని గంటలు కుదించాలని డిమాండ్ చేశారు. 5 జి సిమ్ తో పాటు సెల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నింటిపైఇన్చార్జి అధికారి రవికుమార్ గారు సానుకూలంగా స్పందించి పై అధికారులకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాయూనియన్ నాయకులు అంజనాదేవి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ సి.యం రేఖా గుప్తా

**- ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు**



తిరుపతి రూరల్ అదిరించే వార్త 15 ఏప్రిల్తిరుపతి రూరల్ లోతిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుధవారం ఉదయం ఢిల్లీ సి.యం రేఖా గుప్తా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి బిజెపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి తిరుచానూరు బిజెపి నాయకులు వెంకటేష్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి తదితరులు,ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు.ముందుగా ధ్వజ స్తంభమునకు మొక్కుకుని,అనంతరం మూలమూర్తిని దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద ఆశీర్వాదం, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయం వెలుపల బిజెపి నాయకులు ముఖ్యమంత్రిని సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణ, అర్చకులు బాబు స్వామి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్







**తిరుపతి రూరల్ కదిలించే వార్త 15 ఏప్రిల్** తిరుపతి జిల్లా చంద్రగిరిలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందు క్రీడా ప్రాంగాణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు హాకీ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం నారా రామ్మూర్తినాయుడు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ తో కలిసి బ్యాడ్మింటన్ ఆడి సందడి చేశారు. చిన్నారులతో టేబుల్ టెన్నిస్, హాకీ ఆడారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం ఆయన పేరిట రూ.3.17 కోట్లు వెచ్చించి ఈ క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ కేంద్రాన్ని నిర్మించారు. సీఎం చంద్రబాబు విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో క్రీడా వికాస కేంద్రాన్ని 2017లో మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని క్రీడా వికాస కేంద్రాన్ని తీర్చిదిద్దారుఈ కార్యక్రమంలో ఏపీ రవాణ, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శ్రీపతి బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, దండు పూజ, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక

**- స్పోర్ట్స్ హబ్ గా రాయలసీమ హామీకి కట్టుబడి ఉన్నాం**

**- జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారుల భేటీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**






**తిరుపతి కదిలించే వార్త 15 ఏప్రిల్** తిరుపతిలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై తిరుపతి స్పోర్ట్స్ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీల మేర యువగళం పాదయాత్ర చేపట్టినపుడు యువత ఆశలు, ఆకాంక్షలు తెలిశాయన్నారు. రాయలసీమను స్పోర్ట్స్ హబ్ గా చేస్తానని ఇచ్చిన హామీ త్వరలో కార్యరూపం దాల్చుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఏం చేయాలనే విషయమై గతంలో భారత మహిళా క్రికెట్ జట్టుతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421మందికి పైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నుంచి వచ్చిన ఉపాధ్యాయుల ప్రతిభను క్రీడారంగ అభివృద్ధికి ఉపయోగించుకుంటామన్నారు. చంద్రబాబు హయాంలోనే హైదరాబాద్ లో స్పోర్ట్ విలేజ్ ఏర్పాటైందన్నారు. ఇక్కడ నుంచే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు వచ్చారని తెలిపారు. 90రోజుల యాక్షన్ ప్లాన్ లో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ బెస్ట్ మెకానిజం తయారుచేద్దామని పిలుపునిచ్చారు. అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలియజేశారు. తిరుపతిలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో శాప్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన క్రికెట్ మైదానం చాలా బాగుందని, దీని నిర్వహణకు కార్పొరేట్ కంపెనీల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఫిట్నెస్ మెరుగుపరిచే చర్యలు చేపడతాంరాష్ట్రంలోని బాలలకు ఫిట్ నెస్ లేకపోవడం క్రీడల్లో వెనుకబాటుకు ప్రధాన కారణంగా గుర్తించామన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు తల్లిదండ్రుల సహకారం అవసరం అన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో న్యాయం జరిగేలా పారదర్శకత పాటిస్తున్నామన్నారు. క్రీడాకారులు అభిప్రాయాలన్నింటినీ డాక్యుమెంటేషన్ చేసి, 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ భేటీలో అంతర్జాతీయ మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్, షట్లర్ పివి సింధు, అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లీశ్వరి, అథ్లెట్ యర్రాజీ జ్యోతి, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ నమ్మాళ్వార్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (బ్లైండ్ క్రికెట్), పంగి కరుణ కుమారి (బ్లైండ్ క్రికెట్), ముసునూరి రోహిత్ లలిత్ బాబు (చెస్), షేక్ అర్షద్ (పారా సైక్లింగ్), కిల్లాక లలిత (పారా అథ్లెటిక్స్), తమిరి సూర్య చరిష్మ (బ్యాడ్మింటన్), తిరుమూరి గణేష్ మణిరత్నం (ఆర్చరీ), దండు పూజ (బ్యాడ్మింటన్), పి.శివారెడ్డి (ఖోఖో), ఇ. రజని (హాకీ), నవ్య కండేరి (బ్యాడ్మింటన్), కె.ద్వారకనాథ్ రెడ్డి (బాస్కెట్ టబాల్), శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

# ఈట్ స్ట్రీట్ ను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 15 ఏప్రిల్**

తిరుపతిలోనగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ పనులను కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం సాయంత్రం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ంచి మాట్లాడుతూ అన్ని హంగులతో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ ను గురువారం సాయంత్రం ప్రారంభించనున్నామని తెలిపారు. లక్కీ డిప్ లో దుకాణాలు దక్కించుకున్న వారికి తాళాలు కూడా ఇచ్చామని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో పూల కుండీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలు దక్కించున్న వారు అందరూ కూడా 16వ తేదీ నుండి నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రజలకు పరిశుభ్రత తో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పిల్లల కొరకు ఆట స్థలం ఏర్పాటు చేశామని, ఐ లవ్ తిరుపతి పేరుతో సెల్ఫీ పాయింట్, వాటర్ పౌంటైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంగా ఆహార పదార్థలు స్వీకరించేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి. ఈ. లు వెంకట ప్రసాద్, శిల్ప, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

# డ్రంక్ ఉ డ్రైవ్ కేసులో నిందితుడికి 7 రోజుల జైలు శిక్ష.

**- రూ.10,000/- జరిమానా విధించిన కోర్టు.**

**- మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు కొనసాగిస్తున్న పోలీసులు.**




**తిరుపతి రూరల్ కదిలించే వార్త 15 ఏప్రిల్**

తిరుపతి జిల్లా గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ ఉ డ్రైవ్ కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది.కేసు వివరాలుగాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో నిందితుడు కోర్టు ముందు హాజరై తన తప్పును ఒప్పుకున్నందున అనంతరం గౌరవ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి వారు దీచీూా సెక్షన్ 275 ప్రకారం నిందితుడిని దోషిగా నిర్ధారించి, 15.04.2026 నుండి 21.04.2026 వరకు 7 రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు. నిందితుడు:అభినవ్ కుమార్ సింగ్, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి ఉమేష్ ప్రసాద్ సింగ్, పోఖరాహా గ్రామం, అతిమి మండలం, రోహ్తాస్ జిల్లా, బీహార్ రాష్ట్రం.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన నేరం. ఇలాంటి నేరాలకు పాల్పడే . ప్రజల ప్రాణ భద్రత మా మొదటి ప్రాధాన్యత. కాబట్టి మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకూడదని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. యువత ముఖ్యంగా బాధ్యతగా వ్యవహరించి . జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు నిరంతరం డ్రంక్ ఉ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల డిపో గౌరవాధ్యక్షుడు నైనార్ శ్రీనివాస్ ను సన్మానించిన ఎంప్లాయీస్ యూనియన్

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 15 ఏప్రిల్**

తిరుపతి జిల్లాలోఏపీ పిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ 28వ మహాసభ ఒంగోలులో బుధవారం జరిగింది. ఈ సభలో తిరుమల, అలిపిరి ఆర్టీసీ డిపో ల గౌరవ అధ్యక్షులు నైనార్ శ్రీనివాస్ ను ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు సన్మానించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తామని నైనార్ శ్రీనివాస్ తెలిపారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులతో పాటు డాక్టర్ జేపీ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం కార్యాలయానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్



తిరుపతి కదిలించే వార్త 15 ఏప్రిల్

తిరుపతి పార్లమెంటు నియోజవర్గం కార్యాలయానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి పుష్పగుచ్ఛముతో స్వాగతం పలికారు తెలుగుదేశం పార్టీ నేషనల్ ప్రెసిడెంట్‌గా నియమితులైన రాష్ట్ర విద్య ఉ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, అభివృద్ధి దిశగా నారా లోకేష్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మంత్రి అనిగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యేలు పులిపత్తి నాని బొజ్జల సుధీర్ రెడ్డి స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్ టిడిపి సీనియర్ నాయకుడు జేబీ శ్రీనివాసులు నాయకులు రఘు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 15

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం విజయవాడలోని తాడేపల్లి లో వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి , నవీన్ కుమార్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి వారి కుమారుడు వెలుగోటి నవీన్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెంలోని జగన్ నివాసం నందు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వెంకటేశ్వర స్వామి చిత్రపట మోమెంటను అందజేసి కలవడం జరిగింది . ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ, రానున్న రోజుల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచిస్తూ, పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్ విద్యార్థుల విజయకేతనం



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :

అనంతపురం విజ్ఞాన్ కళాశాల ఇంటర్మీడియెట్ లో మంచి ఫలితాలు సాధించినట్లు విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గత 19 సంవత్సరాలుగా అగ్రగామిగా వెలుగొందుతున్న ఏకైక విద్యా సంస్థ విజ్ఞాన్ అన్నారు. గ్రామీణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలను సాధించి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక విద్యా సంస్థ విజ్ఞాన్ అన్నారు. జూనియర్ ఇంటర్ ఎంఇసి విభాగంలో జి. జయసింహారెడ్డి 481/500, జూనియర్ ఎంపిసి విభాగంలో బి. అఖిల్ 463/470, శివరాజు 459/470, వైష్ణవి 456/470, నిహారిక 456/470, షాహిన్ 453/470, సానియా భాను 452/470, శ్రీ ధృతి 449/470, కె. రూప 447/470, డి.దీపిక 445/470, జూనియర్ బైపిసి విభాగంలో పి. పల్లవి 449/455, ఎన్. రిజ్వాన్ 440/455, జూనియర్ సిఈసి విభాగంలో బుల్లె సంతోష్ 406/500, సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో డి.శృతి 984/1000, వైకె. కార్తిక్ 970/1000, కె. విష్ణుకుమార్ 964/1000, వై. సుష్మిత 959/1000, సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో బి. ఇందుమతి 858/1000, ఆర్. జ్యోతిప్రియ 834/1000, సీనియర్ సిఇసి విభాగంలో కె. రామ్ చరణ్ నాయక్ 877/1000 మార్కులు సాధించినందుకు గాను కళాశాల కరస్పాండెంట్ ఎం.శివశంకర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. కళాశాల ఆవరణలో బాణాసంచ కాల్చారు. విద్యార్థులు ఉత్సాహంతో కేరింతలు వేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.

### జనవాణికి విశేష జన స్పందన మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించిన ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమానికి విశేష జన స్పందన వస్తోందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పత్తి చంద్రశేఖర్ కృష్ణాజిల్లా డీసీఎంఎస్ అధ్యక్షుడు రామకృష్ణ, కృష్ణ పెన్నా మహిళ రీజినల్ కోఆర్డినేటర్ రావి సౌజన్య, లీగల్ సెల్ రాజశేఖర్ తో కలిసి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజల విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపుతున్న చొరవను పలువురు అభినందిస్తున్నారని పత్తి చంద్రశేఖర్ తెలిపారు.

# శ్రీ సాయి కళాశాల ప్రభంజనం

### ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు..

### అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన కరస్పాండెంట్ మాధురి రాజేశ్వరరావు, ప్రిన్సిపల్ సంజీవ ప్రసాద్..





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15** : ఉమ్మడి జిల్లాల్లో అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ గా నిలిచిన అనంతపురం శారద నగర్ లోని శ్రీ సాయి బాలికల కళాశాల బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాడెంట్ మధురీ రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సంజీవ ప్రసాద్ తెలిపారు. జూనియర్ ఇంటర్ లో ఎంపీసీ విభాగం లో పి.మోక్షిత రెడ్డి 466/470 తమ కళాశాల టాపర్ గా నిలవగా,బైపీసీ విభాగం లో వడ్డే శృతి 432/455 టాపర్ నిలిచినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కె. హర్షిణి 969/1000 ఎంపీసీ వై. సుస్మిత 965/1000 ఎంపిసీ విభాగం లో టాపర్స్ గా నిలిచినట్లు తెలిపారు. అదే విదంగా బైపీసీ విభాగం లో జి. మానస 946/1000 తమ కళాశాల టాపర్ గా నిలిచినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ సీనియర్ ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన అధ్యాపకులను కరస్పాడెంట్ మాధురీ రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవ ప్రసాద్ అభినందించారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి ఫలితంతో ధర్మవరం లో కంటి వెలుగులకు నూతన దిశ

- ఉచిత నేత్ర శస్త్రచికిత్సలతో ప్రజలకు కొత్త జీవితం
- సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, శంకర నేత్రాలయ సేవలతో ధర్మవరం ప్రజలకు నాణ్యమైన వైద్యం
- ఉచిత శస్త్రచికిత్సలతో వందలాది మందికి తిరిగి చూపు






**ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 15:--**

ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ముఖ్యంగా కంటి ఆరోగ్య రంగంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందనను పొందుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (Sankara Nethralaya -- USA) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (వీజుూఖ) ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు బుధవారం కూడా విజయవంతంగా కొనసాగినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలకు నిపుణుల వైద్యం చేరువ కావడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఈ శిబిరానికి హాజరవుతున్నారని కార్యాలయం వివరించింది. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కంటి పరీక్షల్లో కంటిశుక్లం (క్యాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్న పలువురు రోగులను గుర్తించి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఆ క్రమంలో బుధవారం ఒక్కరోజే 30 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపిన విషయాన్ని మంత్రి కార్యాలయం వెల్లడించింది. శస్త్రచికిత్స అనంతరం రోగులు వేగంగా కోలుకుంటూ తమ సాధారణ జీవనశైలికి తిరిగి చేరుకుంటున్నారని, ఇది ఈ కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబిస్తున్న ముఖ్య సూచికగా భావించవచ్చని మంత్రి కార్యాలయం వివరించింది. పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఖరీదైన నేత్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం ద్వారా వారి జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కార్యాలయం స్పష్టం చేసింది. మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ వంటి ఆధునిక సదుపాయాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకే అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబాటును ప్రతిబింబిస్తున్నదని మంత్రి కార్యాలయం పేర్కొంది. ధర్మవరం నియోజకవర్గాన్ని ఆరోగ్య సేవల విషయంలో ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి కొనసాగుతోందని కార్యాలయం తెలియజేసింది.

# అంబేద్కర్ రాజ్యాంగమ నీవెక్కడ..?

- ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖుని
- సీనియర్ జర్నలిస్ట్ శ్రీహరి అక్రమ అరెస్ట్ కూటమి అరాచకానికి పరాకాష్ట..
- తీవ్రంగా ఖండించిన వైసిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని దేశమంతా ఓ పండుగగా జరుపుకుంది. కానీ ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి ఇసుమంతైన కానరావడం లేదని.. ఇందుకు వైసిపి మీడియా సెల్ ఇంచార్జ్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీహరి అరెస్టే ప్రతీక అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్ గౌడ్ అన్నారు. ఎవరని అరెస్ట్ చేసిన తప్పకుండా 41 నోటీస్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ.. కూటమి ప్రభుత్వ పాలనలోని పోలీసులు మాత్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మించి ఊడిగం చేస్తున్నారని, కనీసం అరెస్ట్ అయిన శ్రీహరి భార్యాబిడ్డలకు కూడా ఆయనను ఎక్కడ ఉంచారో చెప్పకపోవడం టిడిపి అరాచకానికి పరాకాష్ట అన్నారు. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు పోలీసులు రాజ్యాంగంలోని సెక్షన్లను కాకుండా ఆయన రాసుకున్న రెడ్ బుక్కులోని కక్షపూరిత చర్యలను అమలు చేయడం ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎవ్వరు ఎండగట్టకూడదన్న వైఖరితో గళమెత్తిన ప్రతి ఒక్కరిని అణచివేయాలని ప్రయత్నిస్తే.. తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పోరాటపటిమను అందిపుచ్చుకున్న ఏ ఒక్క కార్యకర్త కూడా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వ వినాశనం కోసం తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలు పుమేరకుఎంతటి ఉద్యమాన్ని నిర్మించేందుకైనా వెనకాడబోమని బీసీ రమేష్ గౌడ్ హెచ్చరించారు.



## బత్తలపల్లి, ఇందిరమ్మ కాలనీలో సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ చర్యలు

- వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభం
- 20వ తేదీలోపు సీసీ రోడ్లు, డ్రైనేజ్ అంచనాలు సిద్ధం చేయాలి
- కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి కట్టుబడి ఉన్నారు



**బత్తలపల్లి, కదిలించే వార్త, ఏప్రిల్ 15:--** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మంగళవారం నిర్వహించిన మా ఊరు -- మన జెండా కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇందిరమ్మ కాలనీని సందర్శించి అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వీధి దీపాల లేమి, సీసీ రోడ్ల అభావం, డ్రైనేజ్ కాలువల సమస్యలు, తాగునీటి కొరత వంటి అంశాలను వివరించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని మండల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బుధవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,బత్తలపల్లి మండల ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈ అధికారులను సమన్వయం చేసుకొని మండల అధికారులతో కలిసి ఇందిరమ్మ కాలనీని ప్రత్యక్షంగా సందర్శించారు. కాలనీలో తక్షణమే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను హరీష్ బాబు సూచించారు. అదేవిధంగా, ఈ నెల 20వ తేదీ లోపు సీసీ రోడ్లు మరియు డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజాహిత దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని హరీష్ బాబు అన్నారు. కాలనీలో మౌలిక వసతుల కి మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రి కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటన -- వడ్డే సిమెంట్ పోలన్నకు కీలక బాధ్యతలు

- రాష్ట్ర కార్యదర్శిగా వడ్డే సిమెంట్ పోలన్న బాధ్యతలు
- పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తా- వడ్డే సిమెంట్ పోలన్న

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15** :విజయవాడలోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్‌లో రాష్ట్ర కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాయకుడు వడ్డే సిమెంట్ పోలన్నను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు అధికారికంగా ప్రకటించారు. పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తూ, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కృషి చేసిన పోలన్నకు ఈ పదవి ఇవ్వడం పార్టీ నాయకత్వం తీసుకున్న మంచి నిర్ణయంగా కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకురావడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని వడ్డే సిమెంట్ పోలన్న స్పష్టం చేశారు.



## ఆరు అడుగుల ధైర్యానికి, సమర్ధతకు దక్కిన పదవి ఇది

**- నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**

**- నారా లోకేష్, నందమూరి బాలక్రిష్ణ, కాల్వ శ్రీనివాసులకు, బీకే పార్థసారథి, దీపక్ రెడ్డిలకు దగ్గుపాటి శుభాకాంక్షలు**

**- టీడీపీ దేశంలోనే తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్న ఎమ్మెల్యే**

**- యువగళంతోనే లోకేష్ ఏంటన్నది అందరికీ అర్థమైందన్న దగ్గుపాటి**



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :నిలువెత్తు ధైర్యానికి, సమర్ధతకు మంత్రి నారా లోకేష్ ప్రతిరూపం అని.. అందుకే 44ఏళ్లకే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కొత్త కమిటీలను జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి తన స్పందనను తెలియజేశారు. గత కొన్నేళ్లుగా తండ్రితో సమానంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ.. పార్టీ అధికారంలోకి తీసుకుని రావడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ రావడం అన్నది సరైన గుర్తింపుగా ఆయన అభివర్ణించారు. ఇది టీడీపీ భవిష్యత్ దిశను మార్చే కీలకమైన ప్రకటనగా ఆయన అభిప్రాయపడ్డారు. మంత్రి నారా లోకేష్ కు ఈపదవి అంత సులభంగా రాలేదన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యంగా వైసీపీ నాయకులు చేసిన అవమానాలను, వారు కొట్టిన ఎదురుదెబ్బలను ఆయన తట్టుకుని నిలబడగాలిగారన్నారు. ఓ వైపు తల్లిని అవమానించినా.. ఇంకో వైపు తండ్రిని జైలుకు పంపినా లోకేష్ ఏ రోజు వెనకడుగు వేయలేదన్నారు. పైగా మరింత ఆత్మస్థైర్యం అడుగులు ముందుకు వేశారన్నారు. అలాంటి కష్ట సమయాల్లో మరొకరు ఎవరైనా ఉండి ఉంటే.. కచ్చితంగా కుంగిపోయేవారన్నారు. కానీ మంత్రి లోకేష్ ఎంత పరిణితితో వ్యవహరిస్తూ ముందుకు సాగారన్నారు. అంతే కాకుండా ఓ వైపు పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న కసితో పాటు ఏపీకి మంచి భవిష్యత్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో యువగళం అంటూ అడుగులు వేశారన్నారు. ఆయన వేసిన ప్రతి అడుగు రాష్ట్ర భవిష్యత్ నే మార్చబోతోందని ఆ రోజు ఎవరూ ఉహించలేదన్నారు. ప్రభుత్వ పరిపాలనపై చంద్రబాబు దృష్టి సారిస్తున్న సమయంలో, పార్టీ వ్యవహారాలను లోకేష్ సమన్వయం చేయడం వల్ల కార్యకర్తలకు వేగంగా స్పందన అందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. కోటి సభ్యత్వాలు చేసి దేశంలోనే ఒక రికార్డ్ సృష్టించారన్నారు. కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి.. వారి పట్ల తనకున్న ప్రేమను, బాధ్యతను చాటుకున్నారన్నారు. ఈ రోజు తాము టీడీపీ కార్యకర్తలం అని ధైర్యంగా చెప్పుకునే స్థాయికి లోకేష్ తీసుకొచ్చారన్నారు. ఓ వైపు మంత్రిగా రాష్ట్రానికి విశేషమైన సేవలందిస్తూనే.. ఇటు పార్టీ బాధ్యతలను కూడా మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. అందుకే ఆరు అడుగుల ధైర్యానికి, సమర్థతకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఆయన్ని మరింత ఉన్నత స్థానంలో చూడబోతున్నామని దగ్గుపాటి అన్నారు. మరోవైపు పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎమ్మెల్యేలు నందమూరి బాలక్రిష్ణ, కాల్వ శ్రీనివాసులకు, జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాజేష్ కిలారు, జాతీయ అధికార ప్రతినిధిగా బీకే పార్థసారథి, దీపక్ రెడ్డిలకు అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఎమ్మెల్యేగా సేవలందించిన బాలక్రిష్ణ ఇప్పుడు పార్టీలో కూడా క్రియాశీలకంగా మారడం.. అది టీడీపీ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. కాల్వ శ్రీనివాసులు, పార్థసారథి లాంటి సీనియర్ల అవసరం పార్టీకి ఎంతో ఉందని.. అందుకే వారికి అధినేత చంద్రబాబు ఈ అవకాశం కల్పించారన్నారు. జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త కమిటీలపై అంతటా హర్షం వ్యక్తమవుతోందని.. అధినేత నిర్ణయం పట్ల ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఏడు రోజుల రిమాండ్ జిల్లా జైలుకు తరలింపు



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :

అనంతపురంకు చెందిన షేక్ షమీర్, వయస్సు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో అరెస్టు చేసిన స్థానిక 1 టౌన్ పోలీసులు... ఏడు రోజుల పాటు రిమాండ్... జిల్లా జైలుకు తరలింపు ఇతను గతములో మర్డర్ కేసులో మరియు ఇతర వ్యక్తులను దాడి చేసిన విషయంలో ముద్దాయి గా ఉండి అనంతపురం 1 టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ కలిగి ఉన్నాడు. ఈనేపథ్యంలో తిరిగి అతను నేరాల జోలికెళ్లకుండా 04.11.2025 వ తేదీన అనంతపురం వీ=ా వారి వద్ద బైండోవర్ చేసినారు సదరు బైండోవర్ కేసు నిబంధనలు ఉల్లంఘించి తిరిగి 06.11.2025 వ తేదీ న దాడికి పాల్పడినాడు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన ఇతనిని ఆనంతపురము మండల మేజిస్ట్రేట్ ఐ. రాజా ముందు హాజరు పరచగా వచ్చే నెల 07 రోజులు రిమాండ్ విధించారు మండల మేజిస్ట్రేట్ ఉత్తర్వులు మేరకు షేక్ షమీర్, ను అనంతపురము జిల్లా జైలుకు తరలించారు ఇతరులతో గొడవపడుతూ దాడులకు పాల్పడితే ఈ చర్యలు కనువిప్పుగా నిలుస్తాయని ఆనంతపురము 1 టౌన్ ఇన్స్పెక్టర్ +. వెంకటేశ్వర్లు తెలిపారు.

### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటవుతోన్న ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కు రూ. 1.50 కోట్ల విలువ చేసే LED Video Wall display screen అందజేత






అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :

మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వితరణ... జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కి ౯ాజుణ ఎఱఐవశీ ఔ్రశ్రీశ్రీ ఎఱంజూశ్రీఖఎ ంఞతీవవఅ ను ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అందజేసిన మొబిస్ కంపెనీ కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 1.50 కోట్ల విలువ చేసే ౯ాజుణ ఎఱఐవశీ ఔ్రశ్రీశ్రీ ఎఱంజూశ్రీఖఎ ంఞతీవవఅ ను అందజేసిన మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ (హుండాయ్ అనుబంధ) కంపెనీ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా స్ఫూర్తితో ... జిల్లాలో భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణలతో పాటు రోడ్డు ప్రమాదాల కట్టడి, మహిళల భద్రతలో కూడా ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ పాత్ర కీలకమని ఎస్పీ స్పష్టం మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఈ సామాగ్రి అందజేయడంలో చొరవ చూపిన ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ ను అభినందించి సన్మానించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ ఇయాంగ్ డియెక్, ఆ కంపెనీ హెచ్ ఆర్ జి ఏ కోఆర్డినేటర్ హు మిన్ హో, హెచ్ ఆర్ జి ఏ హెచ్ ఓ డి.పి.ఎన్ శ్రీనివాస్, లీగల్ కో ఆర్డినేటర్ యంగ్ జూంగ్ అహ్న్, సిఎస్ఆర్ ఇన్ఛార్జి సింధుజ, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.అనంతపురంలో నూతనంగా ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ పని విధానం ఇలా ఉండబోతోంది...ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ అనేది ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పోలీస్ కార్యకలాపాలను ఒకే కేంద్రం నుంచి పర్యవేక్షించే వ్యవస్థ. ఇది ముఖ్యంగా నగరంలోని భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం కోసం ఉపయోగపడుతుంది. పని విధానం :డేటా సేకరణ :నగరంలో ఏర్పాటు చేసిన జజుఎ కెమెరాలుడ్రోన్లు, ట్రాఫిక్ సెన్సర్లుప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (ఐఖశ్రీ 100 / 112)సోషల్ మీడియా మానిటరింగ్ కమాండ్ సెంటర్ :అన్ని సమాచారం ఒక కేంద్రానికి వస్తుంది.పెద్ద స్క్రీన్లపై రియల్-టైమ్ వీడియోలు, మ్యాప్స్ చూపిస్తారు. సాఫ్ట్వేర్ ద్వారా డేటాను విశ్లేషిస్తారు విశ్లేషణ : ఆధారంగా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంట్రాఫిక్ జామ్, ప్రమాదాలు ముందుగానే గుర్తించడంనేరాల ప్యాటర్న్లను అంచనా వేయడం

ప్రతిస్పందన :

దగ్గరలో ఉన్న పోలీస్ వాహనాలకు సమాచారం పంపించడం అవసరమైతే అంబులెన్స్, ఫైర్ సర్వీసులకు అలర్ట్ ఇవ్వడం వెంటనే సంఘటనా స్థలానికి బలగాలను పంపించడం

# పేదవాని నోటి దగ్గర భోజనం లాగేసిన వ్యక్తి జగన్ రెడ్డి

**- అన్నక్యాంటీన్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- రాప్తాడులో అట్టహాసంగా అన్న క్యాంటీన్ ప్రారంభం**

**- ముఖ్య అతిథిగా ఎంపీ పార్థసారథి.. క్యాంటీన్ ప్రారంభంపై హర్షం**

**- తమిళనాడు సీఎంని చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాల్సిందన్న ఎంపీ**

**- శుభకార్యాల రోజున అన్న క్యాంటీన్ కు సాయమందించాలన్న ఎమ్మెల్యే సునీత**






రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 : పేదవాడికి మూడు పూటలా అన్నం పెడుతుంటే.. దాన్ని కూడా జగన్ రెడ్డి ఓర్వలేకపోయాడని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి విమర్శలు చేశారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే, ఎంపీకి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజల మధ్య క్యాంటీన్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత, ఎంపీ పార్థసారథి క్యాంటీన్ లో భోజనం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆ తర్వాత 10లక్షలతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్కును కూడా ప్రారంభించారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ప్రారంభంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ మండల కేంద్రాలకు, నియోజకవర్గ కేంద్రాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి కోసం గత టీడీపీ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తే.. ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి కక్ష పూరితంగా మూసివేయించాడన్నారు. తమిళనాడులో కూడా అన్న క్యాంటీన్ల తరహాలోనే అమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన స్టాలిన్ వాటిని పేర్లు కూడా మార్చకుండా కొనసాగించారన్నారు. జగన్మోహన్ రెడ్డికి అన్న క్యాంటీన్ అనే పేరు ఇష్టం లేకపోతే తన తండ్రి పేరు పెట్టుకున్నా తాము ఆక్షేపించే వారం కాదన్నారు. కానీ ఆయన ఏకంగా క్యాంటీన్లను ఎత్తివేయించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. అందుకే కూటమి వచ్చిన తొలి నెలలోనే 200క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ఇప్పుడు మరో 65క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ఇప్పుడు ఈ క్యాంటీన్లు వేలాదీ మంది కూలీలు, రైతులు, పేద వారికి ఉపయోగపడు తున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న తేడా ఏంటనేది ఒక్క విషయం ద్వారానే తెలుసుకోవచ్చన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తమిళనాడుకు వెళ్లి అక్కడ అమ్మ క్యాంటీన్లను పరిశీలించి.. అదే తరహాలోనే ఎక్కువ మందికి భోజనం అందించేలా వీటిని ప్రారంభించామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన జగన్ రెడ్డి ఇవి కొనసాగితే ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి పేరు వస్తుందన్న ఉద్దేశ్యంతో వాటిని మూసివేయించారన్నారు. దీని వలన ఎంతో మంది పేదలు ఆకలితో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చాక.. అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించారన్నారు. తాజాగా అందుబాటులోకి వచ్చిన వాటితో కలిపి మొత్తం 265క్యాంటీన్లలో పేదలకు మూడు పూటలా కేవలం 5రూపాయలకు భోజనం అందుతోందన్నారు. రాప్తాడులో ఎప్పటి నుంచో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉందన్నారు. పనులు ప్రారంభించిన 6నెలల్లోగానే 61లక్షలతో క్యాంటీన్ నిర్మాణం చేసినట్టు చెప్పారు. దీని వలన రాప్తాడు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రికి వచ్చే వారికి ఆటో నగర్ లో ఉన్న కార్మికులకు, కూలీ పనులకు వచ్చే వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉదయం అల్పహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనం అందుబాటులో ఉంటుందన్నారు. ఇది అత్యంత నాణ్యతగా ఉండేలా హరే కృష్ణ మిషన్, అక్షయపాత్ర వారికి అప్పగించినట్టు చెప్పారు. అయితే చాలా మంది పుట్టినరోజు, పెళ్లిరోజులంటూ వృథాగా డబ్బు ఖర్చు చేస్తుంటారు.. అలాంటి వారు అన్నక్యాంటీన్ల వద్ద తమ పేరుతో ఉచితంగా భోజనం అందించవచ్చన్నారు. ఇక్కడ ముందే సంప్రదించి.. డబ్బు చెల్లిస్తే వారే అన్నదాన కార్యక్రమం చేస్తారన్నారు. ఈ క్యాంటీన్ లో భోజనం తినే వారి సంఖ్యను బట్టి మరింత మందికి అందించేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## మంత్రి నారా లోకేష్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రావడంపై అనంతలో సంబరాలు

**- అర్బన్ టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- జై నారా లోకేష్ నినాదాలతో సందడి వాతావరణం**

**- లోకేష్ నాయకత్వంలో పార్టీ తిరుగులేని శక్తిగా మారుతుందన్న దగ్గుపాటి**

**- ఎమ్మెల్యే దగ్గుపాటికి నూతన రాష్ట్ర కమిటీ సభ్యుల కృతజ్ఞతలు**

అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 : మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి రావడంపై అనంతలో సంబరాలు అంబరాన్నంటాయి. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. నారా లోకేష్ నాయకత్వం వర్థిల్లాలి అంటూ అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం మారుమ్రోగింది. రేపు రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు కి రెండోసారి అవకాశం రావడం పై ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టంగా ఉంటుందని భవిష్యత్తులో తిరుగులేని విజయాలతో దూసుకెళ్తుందని అన్నారు. 44 ఏళ్ల వయసులోనే వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం వచ్చిందంటే గత కొన్నేళ్లుగా ఆయన పడిన శ్రమకు దక్కిన ఫలితంగా భావించవచ్చన్నారు. ఇటు రాష్ట్ర అభివృద్ధితోపాటు పార్టీ కోసం నారా లోకేష్ అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కీలకమైన సమయంలో పల్లా శ్రీనివాసరావు విజయవంతంగా తన పాత్ర పోషించారని... ఇప్పుడు మరోసారి ఆయనకు పదవి ఇవ్వడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు.




### రాష్ట్ర కమిటీలో అర్బన్ నియోజకవర్గానికి చెందిన నలుగురికి చోటు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ నేతలకు సముచిత స్థానం దక్కింది. నియోజకవర్గంలో నలుగురు నాయకులకు రాష్ట్ర కమిటిలో పదవులు వరించాయి. ఇందులో తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్నకు రాష్ట్ర కార్యదర్శులుగా, కొండవీటి భావనకు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో వారు అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన్ని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి పార్టీ పదవులు వచ్చేలా చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీతో పాటు ఎమ్మెల్యే తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇటు ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా నూతన కార్యదర్శులకు, కార్యనిర్వాహక కార్యదర్శిని ఘనంగా సత్కరించారు. అర్బన్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ గా బి.వి. వెంకటరాముడు

**- సీఎం చంద్రబాబు కి, మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలిపిన బి.వి.వెంకటరాముడు**



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గా బివి వెంకటరాముడు ని టిడిపి పార్టీ నియమించింది. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో, జాతీయ రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ కమిటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా బివి వెంకటరాముడు ని తెలుగుదేశం పార్టీ మరోసారి నియమించింది. బి.వి. వెంకటరాముడు తెలుగుదేశం పార్టీలో కీలకమైన సంస్థాగత మరియు మీడియా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఒక పటిష్టమైన మరియు నిలకడైన రాజకీయ ప్రస్థానాన్ని నిర్మించుకున్నారు. ఆయన తన ప్రస్థానాన్ని అనంతపురం పట్టణ టీడీపీ కార్యదర్శిగా (1996) ప్రారంభించి, ఆ తర్వాతి కాలంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా (1999) మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా (2003) సేవలందించారు. 2004 నుండి 2021 వరకు, ఆయన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రచార కార్యదర్శి పనిచేస్తూ, పార్టీ సమాచార వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు పార్టీ ప్రజాదరణను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన 'మీకోసం', 'రైతు పోరుబాట' మరియు 'వస్తున్నా మీకోసం' (2004--2014) వంటి ప్రధాన ప్రజా సంబంధాల కార్యక్రమాలను సమన్వయం చేయడంలో ఆయన ముఖ్య భూమిక పోషించారు. 2022లో ఆయన రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ గా నియమితులయ్యారు. 2023లో నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం పాదయాత్ర'కు మీడియా కోఆర్డినేటర్ గా, పాదయాత్ర సాగిన ప్రతి నియోజకవర్గం, ప్రతి జిల్లా ముఖ్య నాయకులను, మీడియా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ యువగళం పాద యాత్ర దిగ్విజయం చేయడం లో ముఖ్య భూమిక పోషించారు. తదనంతరం 'శంఖారావం' (2024) కార్యక్రమానికి కూడా మీడియా కోఆర్డినేటర్ గా సేవలందించారు. 2024లో ఆయన సత్యసాయి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులవడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గా పదోన్నతి పొందారు. ముఖ్యంగా మరో సారి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ నియమించినందుకు పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, శ్రీ నారా లోకేష్ కి, పల్లా శ్రీనివాస్ కి,పార్టీ పెద్దలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు బివి వెంకటరాముడు తెలియజేశారు.

## మహిళలు పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో రాణించాలి

**- అదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- గ్రామ సంఘ సహాయకులకు (వీవోఏ) స్మార్ట్‌ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**- ముగ్గురు మహిళలకు ఉన్నతి ద్వారా రుణాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే**

**- త్వరలోనే మహిళా ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామన్న దగ్గుపాటి**




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 15 :మహిళలు పారిశ్రామికంగా, వ్యవసాయ రంగాల్లో రాణించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో గ్రామ సంఘ సహాయకులకు ఆయన స్మార్ట్ ఫోన్లో అందజేశారు. నాలుగు పంచాయతీల్లోని 27 మంది వీఓఏలకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు. నియోజకవర్గంలోని ముగ్గురు మహిళలకు ఉన్నతి ద్వారా 10లక్షల రూపాయలు మేర మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఏ పిడి శైలజ, డిఆర్డిఏ అధికారులు, వీఓఏలు పాల్గొన్నారు. మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలు, వాటి చెల్లింపులు ఇతర వాటి గురించి ఎమ్మెల్యే సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మహిళలను మొదటి నుంచి ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహించింది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. ఏపీలో డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చింది చంద్రబాబేనని.. అవి దేశానికి ఆదర్శంగా మారాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 751సంఘాలు ఇప్పటికే భారీగా రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి ద్వారా 37.84 కోట్ల రూపాయల రుణాలు అందించినట్లు చెప్పారు. సంఘాల నిర్వహణలో పారదర్శకత కోసం మన డబ్బులు-మన లెక్కలు యాప్ ని తీసుకొచ్చారన్నారు. వీటి ద్వారా మహిళలు చెల్లిస్తున్న రుణాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. మోసాలకు అవకాశం లేకుండా ఈ యాప్ ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటా ఒక మహిళా ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని.. అనంతపురం జిల్లాలో కూడా నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఒక ఎంఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు దీనిని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. అలాగే మహిళలను వ్యవసాయ రంగంలో కూడా ప్రోత్సహించేందుకు మహిళా రైతు సమైక్యలను ఏర్పాటు చేశారన్నారు. ఒక్కో మండలానికి 35 లక్షల రూపాయల చొప్పున విధులు కూడా కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710